RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి 2

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 113 Vol: 113 | మే 20 బుధవారం 2026 May 20 Wednesday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

# 23న కేబినేట్..?

**ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ ను వాయిదా వేసే యోచనలో సీఎం**



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం వేదిక, తేదీల్లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ భేటీని 23వ తేదీకి వాయిదా వేసే యోచనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ సమావేశాన్ని రాజధాని హైదరాబాద్ వెలుపల ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో నిర్వహించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నెల 21 నుండి బాసర క్షేత్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభం కానున్న 'సరస్వతి అంత్య పుష్కరాలు' కారణంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

గోదావరి నదీ తీరాన జరిగే ఈ అంత్య పుష్కరాల వేడుకలకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరుకానున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించడంలో మంత్రులంతా నిమగ్నం కానుండటంతో, కేబినెట్ భేటీని వాయిదా వేయడమే సరైనదని ప్రభుత్వం భావించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఈ నెల 23న యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న యాదగిరిగుట్టలో మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహం రచిస్తున్నారు. కేవలం సచివాలయానికే పరిమితం కాకుండా పాలనను ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. గతంలో మేడారంలో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి అక్కడే కేబినెట్ భేటీ

➤ మిగతా 2వ పేజిలో..

# ఏపీలోనూ విజృంభించనున్న ఎండలు



**అమరావతి జనసంఘర్షణ**

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర జిల్లాల్లో రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య కోస్తా ప్రాంతాలలో తీవ్రమైన వడగాలులు (హీట్ వేవ్) వీచే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పట్టణ, స్థానిక సంస్థలకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ మార్పుల సమాచారాన్ని సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్‌ల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు.

➤ మిగతా 2వ పేజిలో..

# ఎబోలపై భారత్ అప్రమత్తం




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

ఆఫ్రికా దేశాలైన కాంగో, ఉగాండాలలో ప్రాణాంతక ఎబోలా వైరస్ తీవ్రంగా విజృంభిస్తుండటంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అక్కడ ఇప్పటికే ఈ వైరస్ కారణంగా సుమారు 100 మంది మరణించగా, వందలాది అనుమానిత కేసులు నమోదయ్యాయి. కాంగోలో ఉన్న కొందరు అమెరికన్లకు సైతం ఈ వ్యాధి సోకడంతో అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (చీజణజ) అంతర్జాతీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోంది. విదేశాల నుంచి వచ్చే వారి ద్వారా ఈ వైరస్ దేశంలోకి ప్రవేశించకుండా విమానాశ్రయాలు, ఇతర ప్రవేశ మార్గాల వద్ద నిఘాను కట్టుదిట్టం చేసింది.

ప్రస్తుతం భారతదేశంలో ఎబోలా కేసులేవీ నమోదు కాలేదని, దేశానికి ఈ వైరస్ ముప్పు చాలా తక్కువగానే ఉందని దిల్లీ ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ స్పష్టం చేశారు. అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. అయితే, అంతర్జాతీయ ప్రయాణాలు మరియు ప్రపంచ అనుసంధానం పెరిగిన ప్రస్తుత కాలంలో ఇలాంటి అంటువ్యాధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎబోలా నియంత్రణకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలను అధికారులు తీసుకుంటున్నారని, ప్రజలు భయాందోళనలకు గురికావద్దని ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు.

# కుక్కలను తరలించండి

**సుప్రీంకోర్టు కీలక తీర్పు**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశవ్యాప్తంగా తీవ్రమవుతున్న వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. బహిరంగ ప్రదేశాల నుండి వీధికుక్కలను తొలగించాలంటూ గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని లేదా సవరించాలని కోరుతూ జంతు సంక్షేమ బోర్డు, జంతు ప్రేమికులు దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసింది. ఈ సమస్యను కేవలం జంతు సంక్షేమ కోణంలోనే కాకుండా, ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణించాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి జనాభా రద్దీ ఎక్కువగా ఉండే బహిరంగ ప్రదేశాలలో కుక్కలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ప్రజల రక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని వ్యాఖ్యానించింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక పూర్తి స్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ (సంతానోత్పత్తి నియంత్రణ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జనాభాను బట్టి అవసరమైతే ఈ కేంద్రాల సంఖ్యను మరింత పెంచాలని స్పష్టం చేసింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో

➤ మిగతా 2వ పేజిలో..

# యూజీసికి నేడే చివరి రోజు

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 జూన్ సెషన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) నేటితో గడువు ముగియనున్నట్లు ప్రకటించింది. ఇంకా అప్లై చేసుకోని అర్హులైన అభ్యర్థులు వెంటనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సి

➤ మిగతా 2వ పేజిలో..

# భవిష్యత్ అవసరాల తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాల సాధనలో భాగంగా కోర్ అర్బన్, పెరి అర్బన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ల సమతుల్య అభివృద్ధి కోసం 'క్యూర్, ప్యూర్, రేర్' అనే ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది కేవలం చెత్త సేకరణకే పరిమితం కాకుండా..

➤ మిగతా 2వ పేజిలో..



## యూజీసికి నేడే చివరి రోజు

**మొదటిపేజీ తరువాయి..** ఉంటుంది. ఈ పరీక్షలు జూన్ 22 నుండి జూన్ 30 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో మొత్తం 85 సబ్జెక్టులలో జరగనున్నాయి. దేశవ్యాప్తంగా జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హతలతో పాటు పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు.
అభ్యర్థులు ఆన్‌లైన్ ఫామ్ నింపి, నిర్ణీత ఫీజు చెల్లించిన తర్వాతే వారి దరఖాస్తు ప్రక్రియ పూర్తయినట్లు పరిగణిస్తారు. ఫీజు చెల్లింపు అనంతరం వచ్చే కన్ఫర్మేషన్ పేజీని భవిష్యత్తు అవసరాల కోసం డౌన్‌లోడ్ చేసుకుని భద్రపరుచుకోవాలని ఎన్‌టీఏ సూచించింది. ఇక మే 20తో దరఖాస్తుల గడువు ముగిసిన తర్వాత, అప్లికేషన్లలో ఏవైనా తప్పులుంటే సరిదిద్దుకోవడానికి మే 22 నుండి మే 24 వరకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది. పరీక్షకు సంబంధించిన ఎగ్జామ్ సిటీ సమాచారం జూన్ 10 నాటికి అందుబాటులోకి రానుండగా, హాల్ టికెట్లను జూన్ 15న విడుదల చేసే అవకాశం ఉంది. కాబట్టి అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే తమ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయడం మంచిది.

## ఏపీలోనూ

## విజృంభించనున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి..** ప్రజా రక్షణలో భాగంగా బస్టాండ్లు, మార్కెట్లు, ఆసుపత్రులు, ప్రధాన కూడళ్లలో తాగునీటి వసతితో పాటు చలివేంద్రాలు, నీడ సౌకర్యాలను కల్పించనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, కార్మికులు, నిరాశ్రయుల కోసం ప్రత్యేక కూలింగ్ షెల్టర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ప్రథమ చికిత్స మందులను అందుబాటులో ఉంచనున్నారు. మధ్యాహ్న సమయాల్లో బయటి పనులను తగ్గించుకుని, ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పనులు ముగించుకోవాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తూనే, నీటి నాణ్యత పరీక్షలను కూడా నిర్వహించనున్నారు. వడదెబ్బ బాధితులకు తక్షణ సేవలు అందించడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను యాక్టివ్ చేయడంతో పాటు, వార్డు స్థాయిలో నోడల్ అధికారులను నియమించి పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించనున్నారు.

## కుక్కలను తరలించండి

**మొదటిపేజీ తరువాయి..** యాంటీ రేబిస్ మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించింది. రేబిస్ బారిన పడిన లేదా మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారిన ప్రమాదకరమైన కుక్కల విషయంలో చట్టం అనుమతించిన మేరకు కఠిన చర్యలు తీసుకోవచ్చని కోర్టు పేర్కొంది. మరోవైపు జాతీయ రహదారులపై తిరిగే పశువులు, జంతువుల సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను (మానిటరింగ్ సిస్టమ్) ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (చీనాూ×)ని ఆదేశించింది. అలాగే ఈ ఉత్తర్వులను క్షేత్రస్థాయిలో అమలు చేసే మున్సిపల్, ఇతర ప్రభుత్వ సిబ్బందికి పూర్తి రక్షణ కల్పించాలని, విధి నిర్వహణలో ఉన్న వారిపై ఎలాంటి బలవంతపు లేదా అక్రమ చర్యలకు తావులేకుండా చూడాలని ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.

## కరీంనగర్ పిఎంజె దొగతనం కేసు

### ధర్మపురిలో దొంగలు బసచేసిన లాడ్జి సీజ్

**కరీంగనర్, మే19** కరీంనగర్‌లోని పీఎంజే నగల దుకాణం దొంగతనం కేసు ధర్మపురిలో మరో కీలక అంశాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. దొంగతనానికి పాల్పడ్డ నిందితులు ఈ నెల 1 నుండి 3న ఉదయం 6 గంటల వరకు ధర్మపురిలో బస చేసిన విజయలక్ష్మి లాడ్జ్‌ను ఉన్నతాధికారుల ఆదేశాలతో మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా సీజ్ చేసారు. ఇంతకాలం ఈ లాడ్జ్ నిబంధనలు ఉల్లంఘిస్తూ నడుస్తుంటే అధికారులకు కనిపించలేదా..? దొంగలు బస చేసిన తర్వాతే అక్రమాలు గుర్తొచ్చాయా..? ధర్మపురి వంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రతీ రోజు వందలాది మంది భక్తులు, యాత్రికులు బస చేస్తుంటారు. అలాంటి ప్రాంతంలో వసతి గృహాలు నిబంధనల ప్రకారం నడుస్తున్నాయా..? అతిథుల పూర్తి వివరాలు నమోదు చేస్తున్నారా..? సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా..? పోలీస్ వెరిఫికేషన్ జరుగుతోందా..? వంటి అంశాలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ ఉండాలని అంటున్నారు. కానీ ఘటన జరిగిన తర్వాత మాత్రమే అధికార యంత్రాంగం ఒక్కసారిగా కదలికలోకి రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఒక లాడ్జ్‌ను సీజ్ చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని పలువురు పేర్కొంటున్నారు. ధర్మపురిలో అనుమతులు లేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న ఇతర వసతి గృహాల పరిస్థితి ఏంటని పలవురు ప్రశ్నిస్తున్నారు. దొంగలు రెండు రోజుల పాటు బస చేసినా ఎవరూ అనుమానం వ్యక్తం చేయకపోవడం, వారి కదలికలపై సరైన నిఘా లేకపోవడం భద్రతా వ్యవస్థల వైఫల్యానికే సంకేతంగా కనిపిస్తోంది. ఒక సంఘటన తర్వాత తాత్కాలిక హడావిడి చేయడం కంటే, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థను బలోపేతం చేయడమే ముఖ్యమని ప్రజలు సూచిస్తున్నారు. ధర్మపురి ప్రతిష్ఠ, భక్తుల భద్రత దృష్ట్యా ఇప్పుడు అవసరమైంది ఒక్క లాడ్జ్‌పై చర్య కాదని కఠినమైన సమీక్ష నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## చురుకుగా జనగణన సర్వే

**కరీంగనర్, మే19 :** కరీంగనర్ జిల్లాలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో జనగణన సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని 17 గ్రామాలకు గాను 70 మంది ఎన్యూమరేటర్స్, 11 మంది సూపర్వైజర్లు జనగణన సర్వేలో పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబానికి 34 ప్రశ్నలతో కూడిన సమాధానాలను నమోదు చేసుకుంటున్నారు. ఇంటి పేరు, కుటుంబ నేపథ్యం, స్థితిగతులు, మౌలిక వసతులు మొదలగు అంశాలను సర్వేలో

## భవిష్యత్ అవసరాల తీర్చిదిద్దడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** అది వాతావరణ మార్పులు, పర్యావరణ సుస్థిరత, ఉపాధి కల్పన మరియు సర్క్యులర్ ఎకానమీతో ముడిపడి ఉందన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన జరిగిన 'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' జాతీయ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో అమలవుతున్న వినూత్న వ్యర్థాల నిర్వహణ పద్ధతులను దేశవ్యాప్త ప్రతినిధులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 దేశంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయని, తెలంగాణ ఈ నిబంధనల అమలులో ముందుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో 4-వే సోర్స్ సెగ్రిగేషన్ (నాలుగు రకాలుగా చెత్త వేరు చేయడం) కోసం సుమారు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెడుతున్నామని, వీటి పర్యవేక్షణకు క్యూఆర్ కోడ్ సాంకేతికతను వాడుతున్నామని చెప్పారు. తడి చెత్తను దూర ప్రాంతాలకు తరలించి వ్యయభారం పెంచకుండా, ఉత్పత్తి అయిన చోటే వికేంద్రీకృత పద్ధతిలో ప్రాసెస్ చేయడం మరియు పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా ల్యాండ్‌ఫిల్‌కు వెళ్లే వ్యర్థాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే జవహర్‌నగర్ డంప్‌యార్డ్ సమస్య పరిష్కారానికి ఐఐటీ బాంబే సాంకేతిక సలహాలు తీసుకుంటున్నామని, ఆటోనగర్ డంప్ సైట్‌లోని 22 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా శుద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా సేకరించిన భూమిని భవిష్యత్తులో పార్కులు, క్రీడా మైదానాలుగా మారుస్తామన్నారు.
జపాన్‌లోని కిటాక్యుషు నగర అభివృద్ధి నమూనా ఆధారంగా బండరావిర్యాల, సిద్దాపూర్ ప్రాంతాల్లో ప్రతిపాదించిన 'ఎకో టౌన్' ప్రాజెక్ట్ రాష్ట్ర సర్క్యులర్ ఎకానమీలో మైలురాయిగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్దేశించిన 30-35 ట్రిలియన్ డాలర్ల దేశీయ ఆర్థిక వ్యవస్థ లక్ష్యంలో, తెలంగాణ తన 3 ట్రిలియన్ డాలర్ల వాటాతో కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. పరిశుభ్రత అనేది ప్రజారోగ్యం మరియు మానవ గౌరవంతో కూడుకున్నదని, దీన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. జపాన్ తరహాలోనే మన దేశంలో కూడా ఒకటో తరగతి నుంచే పాఠశాల విద్యార్థులకు పర్యావరణ బాధ్యత, వ్యర్థాల వేరుచేయడంపై ఆచరణాత్మక బోధనను ప్రవేశపెట్టాలని ఆయన ఈ సందర్భంగా కేంద్రానికి సూచించారు.

## 23న కేబినేట్..?

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు అదే తరహాలో యాదగిరిగుట్టలో సమావేశం నిర్వహించడం ద్వారా స్థానిక అభివృద్ధి పనులపై తక్షణ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కేబినెట్ సమావేశం తేదీ, వేదిక మార్పులపై ప్రభుత్వం నుండి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## కులాలు, మతాల మధ్య చిచ్చుతో రాజకీయం

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మే19 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులాలు మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో దళితులపై జరిగిన దాడులు మర్చిపోలేనివని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళితుడు సుబ్రహ్మణ్యం నాల్గోవర్ధంతి మచిలీపట్నం బలరామునిపేటలోని ఎస్సీ కాలనీలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు, కాలనీలోని దళిత ప్రముఖులతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ హయాంలో ఒక్క దళితులనే కాదని.. బీసీలు, మైనార్టీలు కూడా పెద్దఎత్తున దాడులకు గురయ్యారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రస్తావించారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన దళితుడు సుబ్రహ్మణ్యంను చంపి శవాన్ని డోర్ డెలివరీ చేశారని ధ్వజమెత్తారు. నాడు ఆ కేసును తారుమారు చేసేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసును నిష్పక్షపాతంగా విచారిస్తుంటే సాక్షులను ట్యాంపర్ చేసే ప్రయత్నాలు చేశారని చెప్పుకొచ్చారు. మాస్క్ అడిగిన పాపానికి డా. సుధాకర్‌ని పిచ్చోడిని చేసి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాండ్‌లో అవినీతి జరుగుతోందని ప్రశ్నించిన ఓం ప్రకాష్‌ను ఉరివేసి చంపేశారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. జగన్ హయాంలో హత్యకు గురైన బీసీ సోదరుడు తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించామని అన్నారు. నేడు మళ్లీ జగన్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. అధికారులకు కులాలు అంటగట్టి దూషిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు ప్రమాదంలో ఓ పాస్టర్ చనిపోతే రాజకీయం చేయాలని చూశారని... వీటన్నింటినీ ప్రజలు గమనించాలని కోరారు. అన్నివర్గాలు సంఘటితమై ముందుకు సాగాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

## ఫల్తా నియోజకవర్గంలో మమతకు షాక్

### 21 రీ ప ఓలింగ్ నుంచి తప్పకున్న పార్టీ అభ్యర్థి

**కోల్‌కతా, మే19** పశ్చిమ బెంగాల్‌లోని ఫల్తా నియోజకవర్గంలో మమతా బెనర్జీకి షాక్ తగిలింది. 21 రీ పోలింగ్ జరగనున్న సమయంలో తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జహంగీర్ ఖాన్.. పార్టీ అధినేత మమతా బెనర్జీకి షాక్ ఇచ్చారు. మే 21న జరగనున్న రీపోలింగ్ నుంచి తాను వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. నియోజకవర్గ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోటీ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జహంగీర్ ఖాన్ చెప్పారు. తాను ఫల్తా నియోజకవర్గ బిడ్డనని, ఈ ప్రాంతమంతా శాంతియుతంగా ఉండి అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు జహంగీర్ పేర్కొన్నారు. ఫల్తా అభివృద్ధికి ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నారని.. అందుకే తాను పోటీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. టీఎంసీ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్ణయంతో మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది. మరోవైపు మే 21న జరిగే ఎన్నికల్లో బీజేపీ తరఫున దేబాంగ్షు పాండా, కాంగ్రెస్ తరఫున అబ్దుర్ రజాక్ మొల్లా, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరఫున శంభు నాథ్ కుర్మి పోటీ పడనున్నారు. ఏప్రిల్ 29న రెండో దశ ఎన్నికల్లో భాగంగా ఫల్తా అసెంబ్లీ నియోజకవర్గానికి పోలింగ్ జరిగింది. మొత్తం 285 పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలు బూత్‌ల వద్ద అల్లర్లు చోటుచేసుకున్నాయి. బీజేపీ అభ్యర్థి దేబాంగ్షు పాండా కూడా పలు ఆరోపణలు చేశారు. ఈవీఎంలపై ఉన్న బీజేపీ బటన్‌ను తెల్లటి జిగురుతో కప్పివేశారని, దీంతో ఓటర్లు తమ పార్టీకి ఓటు వేయలేకపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఫల్తా నియోజకవర్గానికి మే 21న రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. కాగా, ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యలు

### అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాలకు కోర్టు ధిక్కరణ నోటీసులు

**న్యూఢిల్లీ, మే19 :** ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. ముగ్గురికీ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసుపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుడేజాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. అరవింద్ కేజీవ్రాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లకు ధర్మాసనం కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. వీరంతా నాలుగు వారాల లోపు సమాధానాన్ని దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వారి మద్దతుదారులు టా÷-గ్గ÷ట్ చేశారు. సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు పెట్టారు. ఓ విద్యాసంస్థలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ మాట్లాడిన పాత వీడియోను ఎడిట్ చేసి, ఆమె ఓ రాజకీయ పార్టీకి అనుకూలంగా మాట్లాడుతున్నట్లుగా తప్పుగా ప్రచారం చేశారు. మె ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించలేరని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ ప్రచారంపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఫైర్ అయ్యారు. తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం సాగించారనే ఆరోపణలపై గురువారం స్వచ్ఛందంగా కోర్టు ధిక్కరణ చర్యలను ప్రారంభించారు. అదే సమయంలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.


# ఉద్యోగాల పేరుతో హైదరాబాద్‌లో భారీ మోసం..




హైదరాబాద్ సిటీ న్యూస్/మే 19) (జన సంఘర్షణ)
ఉద్యోగాల పేరుతో హైదరాబాద్‌లో భారీ మోసం.. ఒక్కొక్కరి నుంచి రూ.6 లక్షలు కట్టించుకుని..విదేశీ ఉద్యోగాల పేరుతో హైదరాబాద్‌లో భారీ మోసం వెలుగుచూసింది. హఫీజ్‌పేట్‌లో సి.డి. దశరథ్ కన్సల్టెన్సీ నిర్వాహకులు బోర్డు తిప్పేశారు. ఈ మోసగాళ్లు ఒక్కొక్కరి నుంచి రూ.6 లక్షల వరకు వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు. ఈజిప్ట్, ఇజ్రాయెల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు ఎర వేశారు. ఈజిప్ట్ వరకు తీసుకెళ్లి ఈ కన్సల్టెన్సీ నిర్వాహకులు బాధితులను అర్థాంతరంగా మధ్యలోనే వదిలేశారు. ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేయడంతో బాధితులు సొంత ఖర్చులతో తిరిగొచ్చారు. మొత్తం 90 మంది నిరుద్యోగులు డబ్బులు కట్టి కూడా ఉద్యోగం లేక దేశం కాని దేశంలో నానా తిప్పలు పడ్డామని.. సొంత డబ్బులతో తిరిగి వచ్చామని వాపోయారు. ఇదేంటని నిలదీయడానికి కన్సల్టెన్సీ ఆఫీస్‌కు వెళితే మూసేసి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కన్సల్టెన్సీ నిర్వాహకులు అర్చన ప్రియ, సోమశేఖర్, రాజేంద్రప్రసాద్ పరారీలో ఉన్నారు. ఆఫీస్ మూతపడడంతో బాధితులు మియాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. పోలీసులు ఈ మోసంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విదేశాల్లో ఉద్యోగం.. నెలకు లక్షల్లో జీతం.. అంటూ సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలతో బురిడీ కొట్టించి, సుమారు 150 మంది నిరుద్యోగుల నుంచి రూ. 10 కోట్లు వసూలు చేసిన 'శ్రీ ఇమ్మిగ్రేషన్ అండ్ వీసాస్' సంస్థ బాగోతం కూడా ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. పది నెలలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని బాధితులు గచ్చిబౌలిలో ఆందోళనకు దిగారు. న్యాయం చేయాల్సిందిపోయి చులకనగా మాట్లాడుతున్నారని వాపోయారు. గచ్చిబౌలిలోని శ్రీ ఇమిమగ్రేమిషన్ కంపెనీ నిర్వాహకులు శ్రీ కిరణ్, నివేదిత కలిసి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జర్మనీ వంటి దేశంలో సాఫ్ట్వేర్, సూపర్ మార్కెట్ వేరే హౌస్ సూపర్వైజర్ ఉద్యోగులు ఇప్పిస్తామని నమ్మి బలయ్యారు. అరుణ్ కుమార్ అనే వ్యక్తి సంఘ ప్రతినిధి బాధితులతో మాట్లాడి డబ్బులు వసూలు చేస్తున్నాడు. డబ్బులు కట్టిన తర్వాత వీసా వచ్చిందని నమ్మించడానికి ఒక పత్రాన్ని రవికి పంపారు అయితే ఆ డాక్యుమెంట్స్ వీసా గ్రాంటు నెంబర్, ట్రావెల్ డాక్యుమెంట్ నెంబర్, అప్లికేషన్ ఐడిలను నిందితులు ఉద్దేశ పూర్వకంగా కనిపించకుండా ఐడి చేశాను హైడు చేశారు. రవి దీనిపై నిలదీయగా.. మిగిలిన డబ్బులు కడితేనే పూర్తి వివరాలు ఉన్న వీసా కాపీ ఇస్తామని నమ్మబలికారు. రవి మరిన్ని డబ్బులు కట్టగా, తీరా అది నకిలీ వీసా అని తేలింది. కూకట్‌పల్లికి చెందిన ఐటీ ఉద్యోగి ప్రమోద్ కూడా ఇలాగే రూ. 13 లక్షలు చెల్లించి ఫేక్ వీసాతో మోసపోయాడు. ఇలా ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 80 వేల నుంచి రూ. 18 లక్షల వరకు వసూలు చేసి దాదాపు 150 మంది నుంచి రూ. 10 కోట్ల మేర దోచుకుని మోసం చేశారు.

# మహిళపై సీఐ లైంగిక వేధింపులు...!




ఖమ్మం/మే 19/(జన సంఘర్షణ)
భర్త వేధిస్తున్నాడని న్యాయం చేయాలని ఓ మహిళ.. మహిళా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది.. పోలీసులకు ఫిర్యాదు చేసింది.. అయితే.. ఆ మహిళ పై కన్నేసిన సీఐ న్యాయం చేస్తానంటూ దగ్గరయ్యాడు.. ప్రేమ, పెళ్లి పేరుతో లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.. గర్భవతిని చేశాడు.. పెళ్లి గురించి అడిగితే టాబ్లెట్లు మింగించి అబార్షన్ చేయించాడు.. వివాహితపై వేధింపులకు పాలడ్డ సిసిఎస్ సిఐ రాజుపై కేసు నమోదవ్వడంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఖమ్మం కమిషనరేట్‌లో పనిచేస్తున్న సీఐ భూక్యా రాజు నాయక్‌ను పోలీసు ఉన్నతాధికారులు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ ఖమ్మంలో జరిగిన ఈ ఘటన తెలంగాణలో కలకలం రేపిందివివరాల ప్రకారం.. వివాహిత మహిళను వేధించిన వ్యవహారంలో ఖమ్మం సీసీఎస్ స్టేషన్ సీఐ బానోత్ రాజుపై ఖమ్మం 2టౌన్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది.. 2023లో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్‌లో రాజు నాయక్ సీఐగా ఉండగా ఓ మహిళ తన భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది.

# జలమండలి జనరల్ మేనేజర్ ఎస్ ఎల్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు

- మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సోదాలు
- 8 చోట్ల కొనసాగుతున్న సోదాలు
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ ప్రాంతాల్లో భారీ ఎత్తున ప్లాట్లు, మూడు ఎకరాల భూమి
- భారీగా నగదు, నగలు, స్థిరాస్తి పత్రాలు స్వాధీనం
- కుమార్ కుటుంబ సభ్యుల ఇళ్లతో పాటు బంధువుల ఇళ్లల్లో సోదాలు
- ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణపై ఏసీబీ సోదాలు





హైదరాబాద్ నగర/మే 19/(జన సంఘర్షణ)
ఆయన పని చేసేది హైదరాబాద్ నగర వాసులకు దాహం తీర్చే జలమండలిలో జనరల్ మేనేజర్. కానీ ఆయన ఆస్తులు చూస్తే కళ్ళు బెదిరిపోతున్నాయి. మేనేజర్ స్థాయిలోనే కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించుకున్నారు జలమండలి జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్ ఎల్ కుమార్. పక్కా సమాచారం మేరకు ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టుకున్నాడు అన్నా జలమండలి జనరల్ మేనేజర్ ఎస్ ఎల్ కుమార్ ఇంట్లో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సోదాలు కొనసాగుతున్నాయి . ఇప్పటికే భారీ ఎత్తున నగలు, నగదు, స్థిరాస్తులలో గుర్తించారు. జలమెంటరీ జనరల్ మేనేజర్ ఎస్-ఎల్ కుమార్ ఇంట్లో భారీగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసిబి. జలమండలి జనరల్ మేనేజర్ కుమారి ఇంట్లో రూ 1.10 కోట్ల నగదు ఏసీబీ గుర్తించింది.. కుమార్ ఇంట్లో భారీగా బంగారం, భారీగా వెండి స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్లో ఆరు ప్లాట్లు, నిజామాబాద్ లో మూడు ఎకరాల భూమి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కుమార్ ఇంట్లో సోదాలతో పాటు బంధువుల ఇళ్లల్లో సోదాలు ఏసీబీ కొనసాగిస్తుంది. 8 చోట్ల ఏసిబి అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. భారీగా ఆస్తి పత్రాలు గుర్తించిన ఏసీబీ అధికారులు. గేటెడ్ కమ్యూనిటీ లో మూడు ప్లాట్లు ఉన్నట్లు పత్రాలు గుర్తించిన ఎసిబి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు.. కుమార్కు పలు ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తులను గుర్తించిన ఏసీబీ అధికారులు. జలమండలిలో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న కుమార్ భారీ ఎత్తున ఆస్తులు కూడా పెట్టుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. రాత్రి వరకు ఈ సోదాలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఇల్లందులో ఘనంగా ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవం




ఇల్లండి మే 19 (జన సంఘర్షణ)
కుటుంబ ఆరోగ్యమే సమాజ సౌభాగ్యానికి మూలస్తంభమని, నిరంతరం ప్రజారోగ్యం కోసం శ్రమిస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని చాటుతూ ఇల్లందు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రపంచ కుటుంబ వైద్యుల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహత్కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షులు ఎండి. మొహినుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సమాజ రక్షణలో అహర్నిశలూ శ్రమిస్తున్న డాక్టర్ డి.సి.హెచ్. రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, వైద్యులు రాంనివాస్, భవత్ దేవేందర్, సింధు, సుధ, మాధురి తదితర వైద్య బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి, తీపి పదార్థాలను పంపిణీ చేశారు; వైద్యులు కేవలం రోగాలను నయం చేసేవారు మాత్రమే కాదని, ప్రతి కుటుంబంలోనూ కొండంత భరోసాను నింపి మానవత్వాన్ని నిలబెట్టే నిజమైన రక్షకులని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యతని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ ఆదర్శవంతమైన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కునుకుల సత్యం, ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మదగాని నాగేశ్వరరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శిరీష, ఇల్లందు మండల అధ్యక్షురాలు శ్రావణి, విజయ, లావణ్య, జాయింట్ సెక్రటరీ ఎండి. హబీబ్, ఈసి మెంబర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలలకు సర్కారు భరోసా



ఇల్లందు మే 19 (జన సంఘర్షణ)
స్థానిక 8వ, 15వ వార్డుల్లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలు ఎక్కడా లోపించకూడదని, లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆమె ఈ సందర్భంగా ఆదేశించారు. కేవలం ఇటుకలు, సిమెంట్‌తో గోడలు కట్టడం మాత్రమే కాకుండా, నిరుపేద కుటుంబాల ఆత్మగౌరవానికి మరియు ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఇందిరమ్మ ఇళ్లే పునాది కాబోతున్నాయని ఈ పర్యటన స్పష్టం చేస్తోంది. అయితే, ప్రభుత్వాలు పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్నప్పటికీ, అవి క్షేత్రస్థాయిలో ఎంత వేగంగా, ఎంత పారదర్శకంగా అర్హులకు చేరువవుతున్నాయనే దానిపైనే ఆ వ్యవస్థల నిజమైన విజయం ఆధారపడి ఉంటుంది; కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, లబ్ధిదారుల ముఖాల్లో నిజమైన ఆనందం చూసినప్పుడే ఏ ప్రజాస్వామ్య పాలనకైనా పరిపూర్ణత సిద్ధిస్తుందనేది ఇక్కడ గమనార్హం.

# అభివృద్ధికి బాట... ఆచరణే ముఖ్యం



ఇల్లందు మే 19 (జన సంఘర్షణ)
స్థానిక 19వ వార్డులో ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, స్థానిక కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి సాంప్రదాయబద్ధంగా శంకుస్థాపన చేశారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా సాగుతున్న ఈ మున్సిపల్ పాలనలో, ఈ రహదారి నిర్మాణం స్థానిక ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చి, ఆ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చబోతోందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. అయితే, ఏ నగరానికైనా రహదారులు అనేవి కేవలం రవాణా సౌకర్యాలు మాత్రమే కాదు, అవి ఆ ప్రాంత ప్రగతికి అద్దం పట్టే నిలువుటద్దాలు; ప్రజాధనంతో చేపట్టే ఇలాంటి పనులు కేవలం కొబ్బరికాయలు కొట్టే శంకుస్థాపనల ఆర్భాటాలకే పరిమితం కాకుండా, కాంట్రాక్టర్ల పారదర్శకత, అధికారుల నిరంతర నిఘా తోడై, నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తయినప్పుడే ఆ అభివృద్ధికి నిజమైన సార్థకత చేకూరుతుంది.


# వరి ధాన్యం కొనుగోలులో జాప్యం వలన ఇబ్బంది పడుతున్న రైతులు



కామారెడ్డి బీబీపేట్ మే 19 ( జన సంఘర్షణ )
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి దాదాపు నెల రోజులు అవుతుంది. రెండు చోట్ల కొనుగోలు కేంద్రాలను నడిపిస్తున్న దాదాపుగా 400 మంది రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురాగా ఇప్పటివరకు నెల రోజులు గడుస్తున్నా కేవలం 110 మంది రైతుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని, హమాలీల సంఖ్యను పెంచి లారీలు ఎక్కువగా వచ్చేటట్లు చూడాలని ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీలో జాప్యంపై లబ్ధిదారుల నిరసన

- బీఆర్ఎస్ హయాంలో తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పటికీ పట్టాలు ఇవ్వలేదని బీర్కూర్‌లో పలువురు ఆందోళన



బాన్సువాడ/బీర్పూర్/మే 19/(జన సంఘర్షణ
బీఆర్ఎస్ హయాంలో తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పటికీ పట్టాలు, ఇవ్వలేదని బాధితులు వాపోయారు. ఈ మేరకు మంగళవారం బీర్కూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.

**నిరాహార దీక్ష చేస్తాం**

లబ్ధిదారులు మాట్లాడుతూ.. పట్టా పంపిణీ రోజు రెవెన్యూ అధికారులు మొక్కుబడిగా కొంతమందికి మాత్రమే సర్టిఫికెట్లు అందజేశారన్నారు. మిగిలిన వారికి ఇప్పటికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వలేదని లబ్ధిదారులు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం, ఏర్పడి సుమారు 30 నెలలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ముగ్గురు ఆర్డీవోలు, నలుగురు తహశీల్దార్లు మారినప్పటికీ పట్టాల పంపిణీ మాత్రం ముందుకు సాగలేదని నిరసన వ్యక్తం చేశారు. పట్టా సర్టిఫికెట్లు సిద్ధమై ఏళ్లు గడుస్తున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ లబ్ధిదారులంతా తహశీల్దార్ సవాయి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లోపు పెండింగ్‌లో ఉన్న పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరాహార దీక్ష చేపట్టేందుకు వెనుకాడబోమని లబ్ధిదారులు హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# సికింద్రాబాద్‌లోని (HMWSSB) హైదరాబాద్ మెట్రోపోలీటన్ వాటర్ సప్లై సేవరజ్ బోర్డు జీఎం ఇంటిపై ఏసీబీ దాడులు

- రూ. 1.05 కోట్ల రూపాయల నగదు, కేజీ బంగారం లభ్యం..

సికింద్రాబాద్ మల్లాపూర్/మే 19/(జన సంఘర్షణ)



హైదరాబాద్ మహా నగరంలోని సికింద్రా బాద్ మల్లాపూర్, వెంకట రమణ కాలనీలో ఉన్న ( H M W S S B ) హైదరాబాద్ మెట్రో పోలీటన్ వాటర్ సప్లై సేవరజ్ బోర్డు రెడ్ హిల్స్ డివిజన్ జనరల్ మేనేజర్ కుమార్ ఇంట్లో సోదాలు నిర్వహించి, రూ. 1.05 కోట్ల నగదు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
బుధవారం
20 మే 2026

# కుమార్తె పుట్టినరోజున అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల విరాళం

**❑ సేవా గుణాన్ని చాటుకున్న అస్పత్ వార్ అరుణ్ - శ్వేత దంపతులు:**

కామారెడ్డి మద్నూర్/మే 19/( జన సంఘర్షణ)

పిల్లల పుట్టినరోజు వచ్చిందంటే ఆ ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంటుంది, బంధువులను, మిత్రులను, చుట్టుపక్కల వారిని పిలిచి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వాస్తవానికి నిరుపేద వ్యక్తి సైతం తన పిల్లల పుట్టినరోజు కోసం కేకు, చికెను, మటన్ మద్యంతో ఈ వేడుకకు వేల ఐదు రూపాయలు ఖర్చు చేస్తుంటారు. కానీ తన కూతురు పుట్టినరోజు సందర్భంగా వేడుకలకు ఆడంబరాలకు పోకుండా సాదాసీదాగా తన కూతురు పుట్టిన రోజు జరుపుకొని పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి కావాల్సిన కుర్చీలను విరాళంగా అందజేశారు ఆ దంపతులు. వీరిని ఆదర్శంగా తీసుకొని తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా అనాధ పాఠశాలలో, అనాధ ఆశ్రమంలో, అనాధ ఆశ్రమంలో ఈ వేడుకలు జరుపుకుంటే ఒక రోజైనా అక్కడ ఉంటున్న అనాధలకు కడుపునిండా భోజనం పెట్టినవాళ్లం అవుతాం. ఇలాంటి ఘటన పిల్లల పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడేలా జరుపుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు పెద్ద ఎడ్గి గ్రామానికి చెందిన అస్పత్ వార్ అరుణ్ , శ్వేత దంపతులు. తమ కుమార్తె అద్వైత పుట్టినరోజును పురస్కరించుకొని ఈరోజు పెద్ద ఎడ్గి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వారు ప్రత్యేక వేడుకలను నిర్వహించారు.



ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారి పిల్లల సౌకర్యార్థం అస్పత్ వార్ అరుణ్ – శ్వేత దంపతులు తమ స్వంత ఖర్చులతో కుర్చీలను కొనుగోలు చేసి, అంగన్‌వాడీ కేంద్రం సిబ్బందికి అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలు పంపిణీ చేస్తూ అద్వైత పుట్టినరోజు వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కుమార్తె అద్వైత పుట్టినరోజును ఇలా అంగన్‌వాడీ కేంద్రంలోని ముద్దులొలికే చిన్న పిల్లల మధ్య, వారికి ఉపయోగపడే వస్తువులను అందిస్తూ జరుపుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చింది అని వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల పుట్టినరోజుల సందర్భాల్లో ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి" అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాతయ్య వినోద్(మాజీ సర్పంచ్),సర్పంచ్ అనిల్, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, యమున, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు , చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని, అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు విరాళంగా ఇచ్చిన అరుణ్ – శ్వేత దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, చిన్నారి అద్వైతకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేసి, దీవించారు.

# ఇటుక బట్టీల్లో బందీలుగా కార్మికులు! తమిళనాడు హైకోర్టు ఆదేశాలతో

**❑ ఆర్మూర్ పోలీసుల మెరుపు దాడి.. మగ్గిడిలో ఇటుక బట్టీల నిర్బంధం నుంచి కూలీలకు విముక్తి..**

నిజాంబాద్ ఆర్మూర్/మే 19/(జన సంఘర్షణ)

ఇటుక కాబట్టి యజమాని అక్రమంగా నిర్బంధం, కంచెలోపల నరకయాతన అనుభవిస్తున్న కార్మికులకు విముక్తి లభిస్తుంది. తమిళనాడు హైకోర్టు జారీ చేసిన అత్యవసర ఇతరులతో శనివారం ఆర్మూర్ పోలీసులు మగ్గిడిలోని ఇటుక బట్టులపై మెరుపు దాడి చేశారు. బందీలుగా ఉన్న అభాగ్యులను సురక్తంగా రక్షించు వారిని సవస్థలాలకు తరలించారు. బాధితులు, కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరుకు చెందిన తిరుపతిరెడ్డి అనే వ్యక్తి గత ఏడాది తమిళనాడు నెల్లూరు. సరిహద్దుల ప్రాంతాల నుంచి కొంతమంది నిరుపేద కూలీలు ఆర్మూర్ సమీపంలోని మగ్గిడికి తీసుకొచ్చారు. అక్కడ తాను నిర్వహిస్తున్న మూడు ఇటుక బట్టిలో వారిని పనిలో పెట్టాడు. అయితే కొంతకాలం వారికి పైసలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గుడ్డు చాకిరికి చేయించుకుంటూ కనీసం సౌకర్యాలు కల్పించకుండా వేధించాడు. యజమాని పెడుతున్న బాధలు భరించలేక తాము సొంత ఊర్లోకి వెళ్తామని కార్మికులు కోరగా, తిరుపతి రెడ్డి వారిపై అక్రమంగా దాడులు తెగబడ్డాడు. అయితే కర్రలతో కొడుతు తీవ్రంగా హింసిస్తూ బందీలుగా మార్చాడు బయటి ప్రపంచంతో సంబంధాలు తెంచేసీ, ఎవరైనా



పారిపోవాలని చూస్తే కాళ్ళు విరగొడతామంటూ బాధితులను బయబాంతులకు గురి చేశారు. బట్టీల నిర్వాహకుడు కళ్ళు గప్పి కార్మికులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో బాధితుల బంధువులు తమిళనాడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పరిస్థితి తీవ్రతను గమనించిన ఉన్నత




న్యాయస్థానం.. బందీలుగా ఉన్న కార్మికులను తక్షణమే విడిపించి రక్షణ కల్పించాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ పోలీసులకు అత్యవసర ఆదేశాలు (స్టే) జారీ చేసింది.

# "హిందూ సమ్మేళనం" కరపత్రాలను నిర్వాహకులు విడుదల చేశారు కల్లూరు గ్రామంలో

పోతంగల్ మండల్/మే 19/(జన సంఘర్షణ)

పోతంగల్ మండలం కల్లూరులో మే 21న (గురువారం) నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం" కరపత్రాలను నిర్వాహకులు విడుదల చేశారు. కార్యక్రమ ప్రచారంలో భాగంగా జల్లాపల్లి, జల్లాపల్లి ఫారం, ఓల్డ్ జల్లాపల్లి, గన్నారం, లింగాపూర్, బస్వాపూర్, భరంగ్, ఎడిగి గ్రామాల్లో పర్యటించి హిందూ బంధువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ మహాసభకు గీత ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ విశోక కృష్ణ స్వామి ముఖ్య అతిథిగా, ఆర్మూర్ సతీష్ ప్రధాన వక్తగా విచ్చేస్తున్నారు. సుమారు 2,500 మంది భక్తులతో నిర్వహించ తలపెట్టిన ఈ ఆధ్యాత్మిక సమ్మేళనానికి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్న పెద్ద యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో వృధాగా మారుతున్న భగీరథ జలాలు

**❑ అధికారుల నిర్లక్ష్యపు 'గొయ్యి'**

భద్రాచలం మే 19 (జన సంఘర్షణ)



వేసవి కాలంలో గుక్కెడు నీటి కోసం జనం అల్లాడుతుంటే, భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో మాత్రం మిషన్ భగీరథ త్రాగునీరు ఐదు రోజులుగా నడిరోడ్డుపై వృధాగా ప్రవహిస్తుండటం సంబంధిత అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. పైప్‌లైన్ లీకేజీపై స్థానికులు మొరపెట్టుకోగా, సిబ్బంది వచ్చి సమస్య ఉన్న చోట గొయ్యి తీసి, మరమ్మతులు పూర్తి చేయకుండానే సగంలో వదిలేసి వెళ్ళిపోవడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్ల రోజూ వేల లీటర్ల శుద్ధి చేసిన జలాలు వృధాగా పోతుండటమే కాకుండా, పైప్‌లైన్‌లో ప్రెజర్ తగ్గి కాలనీ ఇళ్లకు వచ్చే నీటి దార సన్నగిల్లి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రచారాలు చేసే యంత్రాంగం, కళ్లముందే నీరు వృధా అవుతున్నా ఇలా మొద్దునిద్రపోవడం పాలకుల ప్రాధాన్యతలను, అధికారుల కర్తవ్య దీక్షను ప్రశ్నిస్తోంది.

# ఇల్లెందులో ముమ్మరంగా ఆధార్ అప్‌డేట్

**❑ వృద్ధుల ఇళ్లకు వెళ్తున్న కౌన్సిలర్ రమేష్**

ఇల్లందు మే 19 (జన సంఘర్షణ)



ఇల్లెందు మండల టౌన్ అధ్యక్షురాలు షమీం, బషీర్ ఆధ్వర్యంలో పట్టణంలోని 21వ వార్డులో ఆధార్ అప్‌డేట్ కార్య క్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా షమీం, బషీర్‌లు స్వయంగా పాల్గొని తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక చొరవ తీసుకున్న 21వ వార్డు కౌన్సిలర్ నీలపు రమేష్, వార్డు పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులు, చేతగాని వారి ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి దగ్గరుండి ఆధార్ ఫోటోలు దింపించే బాధ్యతను చేపట్టారు. ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న స్థానికులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, వెంటనే వచ్చి ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని కౌన్సిలర్ రమేష్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నిరుపేదలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కౌన్సిలర్ రమేష్‌ను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీను మరియు పట్టణానికి చెందిన పలువురు ముఖ్య నేతలు అధికారికంగా పాల్గొని పర్యవేక్షించారు.

# భద్రాచలంలో పరిమి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



భద్రాచలం మే 19 (జన సంఘర్షణ)

రాజకీయాల్లో పదవులు రావడం సహజమే అయినా, నిబద్ధతతో ప్రజల పక్షాన నిలిచే నాయకుడికి లభించే గుర్తింపు ఎల్లప్పుడూ ప్రత్యేకమైనదని చాటుతూ.. భద్రాచలం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పరిమి శ్రీనివాస్‌కు 'లోయా న్యూస్' ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన బలభద్ర మణి, షేక్ సిరాజ్ ఆయనకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సత్కరిస్తూ.. సమాజంలో నిబద్ధత కలిగిన నాయకులు పదవులు చేపట్టినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకకు బలం చేకూరుతుందని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే శ్రీనివాస్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేస్తుందని కొనియాడారు. కేవలం అధికార ఆర్భాటాలకే పరిమితం కాకుండా ఎల్లప్పుడూ సామాన్యుడికి అందుబాటులో ఉండే ప్రజా నాయకులను ప్రోత్సహించడం ద్వారానే రాజకీయాల్లో విలువలు కాపాడబడతాయనే ఆలోచనను రేకెత్తించిన ఈ కార్యక్రమంలో లోయా న్యూస్ ఫౌండర్ అండ్ జర్నలిస్ట్ తరుణ్ మిత్ర, వరుణ్ మిత్రలతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# కోరిక తీరిస్తేనే ఇందిరమ్మ ఇల్లు: కాంగ్రెస్ నాయకుడి వేధింపులు

కామారెడ్డి రాజంపేట/మే 19/(జన సంఘర్షణ)



కామారెడ్డిలోని రాజంపేటలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఇల్లు కూలిపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరిన ఓ మహిళను స్థానిక కాంగ్రెస్ నాయకుడు లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. తన కోరిక తీరిస్తేనే ఇల్లు మంజూరు చేస్తానని చెప్పినట్లు బాధితురాలు తెలిపారు. లిస్టులో తన పేరు ఉన్నా తొలగించారని ఆమె ఆరోపిస్తూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

# ధర్మపురి అరవింద్ నోరు జాగ్రత్త ప్రశ్నించే ముందు తెలుసుకోవాలి..

**❑ రేవంతన్నను విమర్శించే ముందు నిజామాబాద్‌కు ఎంపీగా మీరు ఏం చేశారో ప్రజలకు చెప్పండి!**

హైదరాబాద్/బోయలపల్లి/మే 19/(జన సంఘర్షణ)





31,000 కోట్ల రైతు రుణమాఫీ కేటాయింపు. 21,000 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ. 18,000 కోట్ల రైతు భరోసా. 11,405 కోట్ల బీసీ సంక్షేమ బడ్జెట్. ఇవి కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక లెక్కలు.

**మరి మీరు?**

మెట్రో ఫేజ్–2కి కేంద్ర నిధులు తేలేకపోయారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడలేదు. 42% బీసీ రిజర్వేషన్ కోసం గళమెత్తలేదు. బీసీ సబ్–ప్లాన్, ఓబీసీ మహిళల సబ్–కోటాపై మౌనం. తెలంగాణకు నష్టం జరిగే ప్రమాదంపై కూడా సైలెంట్!

మరి మీ పసుపు బోర్డు వల్ల రైతుకు వచ్చిన లాభం ఎంత? కాంగ్రెస్ పునాదుల మీద ఎదిగి...ఈరోజు అదే కాంగ్రెస్‌ను విమర్శించడం రాజకీయ కృతఘ్నుతే! రేవంతన్న పని మాట్లాడుతుంది... డ్రామా కాదు. డాక్టర్ రేఖ బోయలపల్లి వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పేర్కొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు "అధర్మపురి అరవింద్ నోరు అదుపులో పెట్టుకో

నిజాంబాద్/మే 19/(జన సంఘర్షణ)




ఎప్పుడు అబద్దాలు తప్ప నిజాలు మాట్లాడడు అరవింద్. 119 నియోజకవర్గాల్లో సగం మంది అభ్యర్థులు లేరు. నీ నెత్తి మీద బొచ్చు రావడం ఎంత అబద్ధమో .. బిజిపి అధికారంలోకి రావడం అంత అబద్ధం.అదృష్టం కొద్దీ గాలికి రెండు సార్లు గెలిచినవ్ వార్డు మెంబర్‌కి కూడా పని రావు. బీజేపీలో 8 మంది ఎమ్మెల్యేలు గ్రూపులేమో 16. రాజకీయంలో నువ్వొక బచ్చా. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ గురించి మా మహేష్ అన్న పిసిసి అధ్యక్షుడు గురించి మాట్లాడితే కార్యకర్తలం తరిమికొడతాం. ఆకుల మహేందర్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇవ్వడం జరిగింది.

## డీజీసీ సీవీ ఆనంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

బాన్సువాడ/మే 19/(జన సంఘర్షణ)




తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్‌ని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. అనంతరం శాలువా తో సన్మానం పూల బొకేతో స్వాగతం పలకడం జరిగింది.

## బోధన్‌లో పిడిఎస్ బియ్యం స్వాధీనం

బోధన్/మే 19/(జన సంఘర్షణ)




బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో గల సాయి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు పై అధికారులు దాడి చేశారు. అక్రమంగా నిలువ ఉంచిన 75 గంటల రేషన్ టిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, రవాణాకు సిద్ధంగా ఉన్న 2 ఐజవీ, వాహనాలను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా నిలవలు. రవాణపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. డీటీ హనుమంత్ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## గుడిపాల గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరు మే 19 (జన సంఘర్షణ)



గుడిపాలమండలంలో మొగరాల పల్లి, కొత్తకోట గ్రామాల్లో మంగళవారం జరిగిన గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. మొగరాలపల్లి గ్రామంలో చింతలగూడి గంగమ్మ జాతరకు వెళ్లిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గంగమ్మకు సారె సమర్పించి, హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు, స్థానిక నేతలు ఘనంగా సత్కరించి అమ్మవారి విగ్రహాన్ని బహుమతిగా అందించారు. అనంతరం ఎమ్మెల్యే కొత్తకోట గ్రామంలో శ్రీ విరూపాక్ష అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అమ్మవారికి సారె సమర్పించి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల హరి, తెదేపా ఉపాధ్యక్షుడు బాలసుబ్రమణ్యం యాదవ్, రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాణిపాకం మన సిద్ధిని సేవలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు

కాణిపాకం మే 19(జన సంఘర్షణ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు, కుటుంబ సమేతంగా మంగళవారం స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా.. కుంటలో మునిగి యువకుడి మృత్యువాత

బాన్సువాడ/మే 19/(జన సంఘర్షణ)

ఎండ వేడిని తట్టుకోలేక స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మంగళవారం బాన్సువాడ , మండలం సోమేశ్వర్ గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతంగల్ , మండలం హంగర్గా ఫారం గ్రామానికి చెందిన షేక్ అయాన్ (20) జీవనోపాధి కోసం ఇంటి నిర్మాణ పనుల్లో సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పని నిమిత్తం తరచూ బాన్సువాడ ప్రాంతానికి వచ్చేవాడు. మంగళవారం మధ్యాహ్నం తీవ్ర ఎండల నేపథ్యంలో స్నేహితులతో కలిసి సోమేశ్వర్ గ్రామంలోని స్టోన్ క్రషర్ల సమీపంలో ఉన్న చిన్నపాటి కుంట వద్దకు వెళ్లాడు. నీటిలోకి దిగి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు లోతైన ప్రాంతంలోకి వెళ్లి మునిగిపోయినట్లు సమాచారం. స్నేహితులు గమనించి అతడిని రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. విషయం తెలిసిన స్థానికులు



పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం యువకుడి మృతదేహాన్ని నీటి నుంచి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

## నాంపల్లిలోని వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్‌లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం





హైదరాబాద్,/ మే 19:/(జన సంఘర్షణ)

హైదరాబాద్ నాంపల్లిలోని వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్‌లో మంగళవారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన కబ్జాకు గురవుతున్న భూములను హైడ్రా అధికారులతో సమన్వయం చేసి పరిరక్షించడంలో కాసుల బాలరాజు చూపిన చొరవను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, సంస్థకు చెందిన 23 ఎకరాల ప్రభుత్వ భూమిని వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కు కేటాయించడం ద్వారా సంస్థకు సంవత్సరానికి సుమారు రూ. 5 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల మధ్య ఎంఓయూ కుదిరింది. ప్రభుత్వ ఆస్తులను సమర్థవంతంగా వినియోగించి సంస్థ ఆదాయాన్ని పెంచే దిశగా ఈ ఒప్పందం కీలకంగా మారనుంది. ఈ కార్యక్రమమంలో వెర్ హోసింగ్ చైర్మెన్ రాయల నాగేశ్వర్రావు , వ్యవసాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేందర్ మోహన్, అగ్రో ఎండి రాములు, వెర్ హోసింగ్ ఎండి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దొంగలకు ఆశ్రయం ఇచ్చిన లాడ్జ్ సీజ్.. ధర్మపురిలో మున్సిపల్ కమిషనర్ చర్యలు

ధర్మపురి: జగిత్యాల జిల్లా/మే 19 (జన సంఘర్షణ)

ధర్మపురిలోని విజయ లక్ష్మీ లాడ్జ్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మంగళవారం పోలీసుల బందోబస్తు మధ్య సీజ్ చేశారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించిన పీఎం జె జువెల్లెర్స్ దోపిడీ కేసులో పాల్గొన్న నిందితులు ఈ లాడ్జ్‌లో రెండు రోజుల పాటు బస చేసినట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. దోపిడీకి పాల్పడిన నిందితులు లాడ్జ్‌లో ఉండగా, నిర్వాహకులు సరైన వివరాలు నమోదు చేయకుండా గదులు ఇచ్చినట్లు గుర్తించారు. ఈ నిర్లక్ష్యమే అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైన భారీ దోపిడీకి పరోక్ష కారణమైందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా లాడ్జ్‌పై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో లాడ్జ్ నిర్వహణలో అనేక లోపాలు బయటపడ్డాయి. ముఖ్యంగా, బసకు వచ్చే యాత్రికులు, పర్యాటకుల గుర్తింపు పత్రాలు పరిశీలించకుండా గదులు కేటాయించడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, సీసీ కెమెరాల నిర్వహణ సరిగా లేకపోవడం వంటి అంశాలు వెలుగుచూశాయి.



అదనంగా, లాడ్జ్ నిర్వహణకు అవసరమైన ట్రేడ్ లైసెన్స్ కూడా లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు విజయ లక్ష్మీ లాడ్జ్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కమర్షియల్ షాపులు, లాడ్జీలు, ఇతర వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకొని నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## రూ. .1000 లంచానికి లక్ష బహుమతి.. సీఎం విజయ్ సంచలన నిర్ణయం

**గుడ్ సీఎం తమిళనాడు**

తమిళనాడు/మే 19/(జన సంఘర్షణ)

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పూర్తిగా నిర్మూలించడానికి తమిళనాడు ప్రభుత్వం ఒక సరికొత్త విప్లవాత్మక ప్రోత్సాహక పథకాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ నూతన విధానం ప్రకారం రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ శాఖలోనైనా సరే అధికారులు లేదా సిబ్బంది మీ నుండి కేవలం 1000 రూపాయల లంచం డిమాండ్ చేసినా పౌరులు సాక్ష్యాధారాలతో స్వేచ్ఛగా ఫిర్యాదు చేయవచ్చు. లంచాలు అడిగే అధికారులపై సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసి అవినీతి నిరోధక శాఖకు పట్టిచ్చిన పౌరులకు ప్రభుత్వం తరఫున ఏకంగా 1,00,000 రూపాయల నగదు బహుమతి ఇస్తామని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. ఈ అవినీతి నిరోధక ఫిర్యాదుల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా 1800 425 1555 అనే ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా ప్రభుత్వం రంగంలోకి దించింది. సామాన్య ప్రజలను నేరుగా భాగస్వాములను చేస్తూ తమిళనాడు సర్కార్ తీసుకున్న




ఈ అసాధారణ నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పథకం ద్వారా లంచగొండితనానికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని, నిరుపేదలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జన సంఘర్షణ
బుధవారం 20 మే 2026

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం నిరసన

**మే 19 కార్వేటినగరం (జనసంఘర్షణ) :**
పుత్తూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పుత్తూరు సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పుత్తూరు కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చి ప్రజల పైన పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్, పెంచి ప్రజలపై భారాలు మోపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు అమెరికా ఇరాన్ మధ్య యుద్ధ ఒకపక్క జరుగుతుంటే ఆయిల్ కు గ్యాస్ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ధరలు పెంచడం ధరలు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ పెరగడం వల్ల నిత్యవసరదారులు కూడా పెరిగిపోతున్నదని సామాన్యమైన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సందర్భంగా పెట్రోల్ డీజిల్ పెంచనని చెప్పినట్టు మోడీ ఈరోజు విపరీతంగా పెంచడం దారుణం అన్నారు. ఆటో కార్మికులు, ఫైనాన్స్ కట్టలేక, కుటుంబం గడవ లేక అన్ని రకాల నిత్య సర్వస్తులు దాన్యం ఉప్పు పప్పు ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు, వంటగ్యాస్ ధరలు వెంటనే డిమాండ్ చేస్తారు లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ విజయ్, యాషన్ భాష, కుమార్, కృష్ణమూర్తి, దేవా రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం : మే 19 (జనసంఘర్షణ) :**
కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద



అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

# సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మే 5 (జనసంఘర్షణ) :**
కార్వేటి నగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు తేనె హరిద్రవం తో కూడిన అభిషేకం నిర్వహించారు. పుష్పాలు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో



స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా ఆర్.బి ఆదిత్య వర్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్, కమిటీ సభ్యులు ఎర్రగోటి రాధాకృష్ణ యాదవ్, వినయ్ గోవింద్ స్వామి సెల్వి అమరావతి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి నాయకులకు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం మే 19 (జనసంఘర్షణ) :**
కార్వేటినగరం మండలంలో ఉన్న అంగన్వాడి నాయకులకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు సిడిపిఓ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తులు నేటి నుంచి 26 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడుతుందన్నారు. కార్వేటినగరం మండలం కేఎం పురం హెల్పర్, ఓసి ఎస్ ఎన్ కండిగ హెల్పర్, బి సి ఏ, కృష్ణ సముద్రం హెల్పర్ ఎస్ సి, వెంకటాద్రిపురం హెల్పర్ ఎస్సీ, బండి రేవు హెల్పర్ ఎస్సీ, యానాది ఇండ్లు హెల్పర్ ఎస్టి, బిల్లుదొన హెల్పర్ ఎస్టీ, చాకలి వానికుంట హెల్పర్ ఎస్టీ, కలికిరిండ్లు హెల్పర్ ఓసి, కేకే కండ్రిగ హెల్పర్ బి సి డి, అమ్మపల్లి హెల్పర్ ఓసి, కేశవ కుప్పం ఎస్ టి కాలనీ ఎస్టి, రౌతువాణిగుంట హెల్పర్ ఎస్టీ, జగన్నాధపురం హెల్పర్ ఎస్టి, కాలి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. దరఖాస్తులను ఈనెల 27 తేదీ సాయంత్రం ఐదు గంటలకు కార్యాలయంలో అందించాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# కిషోరి బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కార్వేటి నగరం మే 19 (జనసంఘర్షణ) :**
కిషోర్ బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ శోభారాణి అన్నారు. కార్వేటినగరం మండలం, ఆర్ కే వి బి పేట సచివాలయ పరిధిలోని



ఇందిరానగర్ కాలనీ అంగన్వాడి పాఠశాలలో కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మాట్లాడుతూ..కిషోర్ ఈ బాలికలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఇటీవల కాలంలో బాలికలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, కావున గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ లను గుర్తించి తల్లిదండ్రులకు అధికారులకు చెప్పి పిల్లలపై లైంగిక నేరాల రక్షణ చట్టం ( ఫోక్సో ). ఉందన్నారు యుక్త వయసు రాకముందే వివాహాలు జరుగుతున్న, సమాచారం తెలిస్తే వెంటనే 1098 లేదా100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా హింసించడం కూడా నేరమే ఇటువంటి గృహహింస జరుగుతుంటే పిల్లలు గుర్తిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వివాహాలలో వరకట్నం ఇవ్వడం తీసుకోవడం నేరం ఈ వరకట్నం కారణంగా మహిళలపై హింసకు కారణమవుతుందన్నారు.

# జగన్ హయాంలోనే దళితులపై విపరీతమైన దాడులు, దౌర్జన్యాలు

- వైకాపా పాలనలో హతమైన దళితులను స్మరించుకున్న టీడీపీ నేతలు
- దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారినే బలిగొన్న ప్రభుత్వం వైకాపా అని విమర్శలు
- పెట్రోల్, డీజిల్ ధరలపై వైకాపా వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు

**పలమనేరు, మే 19 (జనసంఘర్షణ) :**
జగన్ పాలనలో దళితులపై దాడులు దౌర్జన్యాలు విపరీతంగా జరిగాయని ఇందుకు స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించిందని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వైకాపా పాలనలో దారుణంగా హతమైన దళితుల సంస్మరణ పేరిట మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పట్టణ నాయకులు గిరిబాబు, గంగవరం మండల ఎస్సీ సెల్ నాయకులు రవి తదితరులు మాట్లాడారు. వైకాపా పాలనలో దళితులను ఎంతగా ఊచ కోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చన్న ఘటనలే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రెడ్డి హయాంలో దళితులపై దాడులు, హత్యలు పెరిగాయని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. దళితులపై



నమోదైన కేసులు, దాడులు టీడీపీ పాలనతో పోలిస్తే వైసీపీ పాలనలో ఎక్కువయ్యాయని వివరించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలలో కోతలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో దళిత అధికారులను అవమానించడం, వేధించడం జరిగిందని ఆరోపించారు. ఇక అప్పటి ప్రభుత్వంలో దళిత మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగాయన్నారు.. అనేక జిల్లాల్లో జరిగిన ఘటనలను ఉదాహరణలుగా చేర్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే దళితులపై ప్రేమ చూపించి, తరువాత నిర్లక్ష్యం చేస్తున్నారని వారు విమర్శించారు. ఏదేమైనా దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారినే బలిగొన్న ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. అదేవిధంగా పెట్రోల్, డిజిల్ ధరల పెంపుపై వైకాపా నేతలు చేసిన ధర్నాపై వారు వ్యంగ్యాస్త్రాలను సంధించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి అంటగట్టి వైకాపా పబ్బం గడుపుకోవాలని చూడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వద్దకెళ్లి ధర్నా చేయాలని ఎందుకు తాము ప్రతిపక్షం నడుస్తామంటూ వ్యంగంగా సమాధానమిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, టీడిపి నాయకులు ఖాజా పీర్, అమానుల్లా, మా భాష, సుధాకర్, శ్రీనివాసులు, సుబ్బు , లోకేష్ ఆచారి, సురేంద్ర, చందు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ యాప్ నిబంధనను వెంటనే రద్దు చేయాలి

**పలమనేరు మే 19(జనసంఘర్షణ) :**
రెక్కాడితే కానీ డొక్కాడని కడు నిరుపేద ఉపాధి కూలీలను బలి తీసుకున్న ఫేస్ యాప్ నిబంధనను వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సరస్వతి, జిల్లా యువజన అధ్యక్షులు సోమరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు తరిగొండ,మణి , గుర్రం, సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు అమనుల్లా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుటుంబాలను పోషించుకోవడానికి మరో మార్గం లేక మండుటెండను సైతం లెక్కచేయక ఉపాధి హామీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తు చేశారు. రెక్కల కష్టమే మాకు చాలంటూ నిజాయితీగా ఉపాధి పనులు చేసుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఫేస్ యాప్



ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కూలీలు పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలని నిబంధనతో అక్కడ ఫోన్ కు సిగ్నల్ రాకపోవడంతో పని ప్రదేశము నుండి పక్కకు వెళ్లిన వారిపైకి యమదూత రూపంలో టిప్పర్ దూసుకుపోవడంతో నలుగురు మహిళలు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల విబి గ్రామ్ జి ద్వారా ఉపాధి కూలీలు పనిచేసే చోట సెల్ ఫోనుకు సిగ్నల్ రాలేని ప్రాంతాలు ఉన్నప్పటికీ అతి కష్టంతో ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నారన్నారు. అనేకమంది సిగ్నల్ రాక పోవడంతో చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫేస్ యాప్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల విధుల నిర్వహణలో భాగంగా మృతి చెందారని, అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షల రూపాయలు పరిహారం, ఇంటికో ఉద్యోగం, 5 ఎకరాలు వ్యవసాయ భూమి, గాయపడిన వారికి మెరుగైన చికిత్సతోపాటు 10 లక్షలు పరిహారం అందించాలన్నారు. నిండు ప్రాణాలు కోల్పోతే న్యాయం కోసం నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు అడ్డుకోవడం సబబు కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణ శెట్టి, సూర శ్రీనివాసులు, ఆనంద్, మునస్వామి, గంగిరెడ్డి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులుగా ధన శేఖర్ యాదవ్

**కార్వేటి నగరం మే 19 (జనసంఘర్షణ) :**
కార్వేటినగరం మేజర్ పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి నాయకుడు ధన శేఖర్ యాదవ్,ను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యాదవ సంఘం అధ్యక్షులుగా



నియమించినట్లు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సంఘం అధ్యక్షులు ధన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న యాదవుల సమస్యలు పరిష్కారానికి తమంత కృషి చేస్తామన్నారు. ఈ పదవి ఇచ్చిన సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మండల వైయస్సార్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను మాజీ ఉప ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా సుందరయ్య వర్ధంతి

**నారాయణవనం మే 19 (జనసంఘర్షణ) :**
మండలంలోని ఉత్తరపాల మంగళంలో మంగళవారం సిపిఎం పార్టీ మండల నాయకులు ముని శంకర్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జెండా ఎగురవేసి సిపిఎం దివంగత నేత స్వాతంత్ర సమరయోధుడు దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మునిశంకర్ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న గిరిజనులు దళితులు వెనుకబడిన తరగతుల ప్రజల కోసం పుచ్చంపల్లి సుందరయ్య అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.

# ప్రతి మహిళా విజనరి లీడర్‌గా అభివృద్ధి చెందాలి

- పిడి డిఆర్ డిఏ టి ఎన్. శోభన్ బాబు




**నారాయణవనం మే 19 (జనసంఘర్షణ) :**
అన్ని రంగాలను తెలుసుకొని ప్రతి మహిళా విజనరి లీడర్ గా అభివృద్ధి చెందాలని పిడి డి ఆర్ డిఏ టి ఎన్. శోభన్ బాబు పిలుపునిచ్చారు. నారాయణవనం మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏం ఎస్ పదాధికారులకు ఏంసి ఎల్ ఏఫ్ పై మొదటి రోజు శిక్షణ వర్క్ షాప్ నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పిడి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ లో ప్రభుత్వం అందించే అవకాశాలు అంది పుచ్చుకునే విధంగా మహిళలు సన్నద్ధం కావాలని కోరారు. వికసిత భారత్, స్వర్ణంధ్ర 2047 టార్గెట్ సూచికలు ప్రతి మహిళా అందిపుచ్చు కోవాలన్నారు.ప్రతి మహిళా ఇప్పటి వరకు సాధించిన విజయాలు ఆదర్శంగా తీసుకొని ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో ఆదర్శ ప్రాంతీయ స్థాయి సమాఖ్యలు తయారు చేయడం జరుగు తున్నదన్నారు. సెర్ప్ సహాయ ప్రాజెక్టు మేనేజర్ టి.ధనంజయ రెడ్డి మాట్లాడుతూ సమీకృత విధానాలను అవలంబించి అన్నిశాఖల సర్వీసులు పొందాలని తెలిపారు.ప్రతి గ్రామ సంఘం నుండి ప్రతి మహిళా సంఘం క్రొత్త వ్యాపారాల ప్రారంభించి అభివృద్ధి చెందాలని కోరారు.సంస్థాగత నిర్మాణం, మానవ అభివృద్ధి, లింగ సమానత్వం, స్వయం సమృద్ధి సాధనకు ప్రభుత్వ పథకాల అనుసంధానం చేయడమైనదని తెలిపారు.స్వయం ఉపాధి పొందేందుకు ముందుకు వచ్చే మహిళలు శిక్షణ పొంది స్వయం సంవృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.ప్రతి మహిళ భాగస్వామ్యశీతో వి ఓ లోని స్వయం సహాయ సంఘా లలో సంవత్సరిక ప్రణాళిక అమలు చేసి అభివృద్ధి చేయాలని సూచించారు.

# సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**41 వ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్**

**హనుమకొండ :**
మహా నాయకుడు ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కమ్యూనిస్టులు కృషి చేయాలని సిపిఎం పార్టీ అనుమకొండ జిల్లా నాయకులు కారు ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య 41వ వర్ధంతి సభను 31వ డివిజన్ న్యూ.శాయంపేటలోని సుర్జిత్ నగర్ లో పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు కాలనీవాసులతో కలిసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిన్ననాటి నుండి అభ్యుదయ భావాలు కలిగి తన చుట్టూ జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడంతో పాటు తను ఒక ఆదర్శవాదిగా నాడు సమాజంలో జరుగుతున్న వ్యక్తి చాకిరికి వ్యతిరేకంగా, కూలీల రేట్లు పెంపుదల కోసం, వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టి పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన నాయకుడని, సామాజిక అసమానతలు అంతమొందించాలని సుందర రామిరెడ్డి గా ఉన్న తన పేరు చివర రెడ్డి అనే పదం తీసివేసి సుందరయ్యగా మారి అన్ని వర్గాల ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే వారిని ముఖ్యంగా అంటరాని వారిగా చూసే దళితుల పక్షాన నిలిచి ఊరు బావిలో దళితులు నీరు చేదుకొని తాగే విధంగా అనేక పోరాటాలు నిర్వహించారని. వివాహం చేసుకున్నప్పటికీ పిల్లలు కలిగితే తమ సమాజ సేవా కార్యక్రమాలకు ఆటంకంగా మారుతుందని కుటుంబ స్వార్ధం పెరుగుతుందనే భావంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఆదర్శ



దంపతులు సుందరయ్య లీలావతి అని, తన చుట్టూ జరుగుతున్న అన్యాలను ఎదిరిస్తూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వాములను ఎదిరిస్తూ పేదల పక్షాన నిలిచి కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా పార్టీ నాయకునిగా దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా అనేక పోరాటాలు నిర్వహించారాని,ప్రపంచంలో పేరిందిన మహోన్నత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నాటి నైజాం సర్కార్, రజాకర్ సైన్యాలను ఎదిరించి సాయిధ పోరాటాన్ని నడిపించిన తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని నాలుగువేల మంది అమరులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విజయం సాధించి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టారని సుందరయ్య నాయకత్వంలో జరిగిన ఆ పోరాటం నేటికీ కథలుగా అనేక గ్రామాల్లో చెప్పుకుంటున్నారని, ఎమ్మెల్యేగా ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న ప్రభుత్వ ధనం వృధా చేయకుండా సైకిల్ పై అసెంబ్లీకి వెళ్లిన ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల మత విభజనలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాయని భూమి లేనటువంటి పేదలు నిరుపేదలుగా మిగిలిపోతున్నారని, సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయి ఆకలి నిరుద్యోగం స్త్రీపురుష అసమానతలు నిరంతరం పెరుగుతున్నాయని వీటికి తోడు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, ఉపాధి లేక జనం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని కమ్యూనిస్టులు సుందరయ్యని ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్నటువంటి అన్ని రకాల అన్యాయాలపై అసమాన తలపై పోరాడి సమ సమాజ స్థాపనకు కృషి చేసినప్పుడే సుందరయ్య గారికి మనం అర్పించే నిజమైన నివాళి అని అందుకు సిపిఎం పార్టీ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు,ఈ సమావేశంలో శాఖ కార్యదర్శులు ఇనుముల వనమాల, వంగ సదానందం, కురుకు రంజిత్,పెండ్యాల లక్ష్మణ్ కాదాసీ రామస్వామి, కొండ యాకయ్య,లక్ష్మి, రజిత,రమ,చెరుపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సర్వేలో కలెక్టర్కు విశిష్ట గుర్తింపు

**-సమర్ధ పరిపాలన,ప్రజా సేవలో ప్రతిభకు దేశస్థాయి ప్రశంసలు**
**- ప్రాథమిక ఎంపికల్లో చోటు దక్కించుకున్న కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**
**- ప్రజలకు చేరువైన పాలనతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు**

**రంగారెడ్డి :-**
దేశవ్యాప్తంగా సుమారు 800 జిల్లాల్లోని జిల్లా మేజిస్ట్రేట్లు, కలెక్టర్ల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తూ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వార్షిక సర్వేలో సి నారాయణ రెడ్డి ప్రాథమిక ఎంపికల్లో చోటు దక్కించుకోవడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. సమర్ధ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, ప్రభుత్వ పథకాల అమలులో చూపిన నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో కనబరిచిన కట్టుదిట్టమైన వ్యవహార శైలి కారణంగా ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. 2011 నుంచి ప్రముఖ మీడియా సంస్థ నిర్వహిస్తున్న ఈ సర్వే దేశవ్యాప్తంగా పరిపాలనా రంగంలో ప్రతిభ కనబరిచిన జిల్లా మేజిస్ట్రేట్లు, కలెక్టర్లను గుర్తించేందుకు నిర్వహిస్తున్నారు. సంవత్సరాలుగా ఈ సర్వే ఒక ప్రతిష్ఠాత్మక వేదికగా మారింది. జిల్లా స్థాయిలో ప్రభుత్వ విధానాలను సమర్థంగా అమలు చేయడంలో, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులను ఈ సర్వే ద్వారా గుర్తిస్తున్నారు.ఈ సర్వేలో జిల్లా కలెక్టర్ల పనితీరును పరిపాలనా సామర్థ్యం, ప్రజా పాలన, అభివృద్ధి దృక్పథం, ఆవిష్కరణాత్మక విధానాలు, సంక్షోభ నిర్వహణ, జవాబుదారీతనం, ప్రజా సంబంధాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ వంటి అనేక అంశాలపై విశ్లేషించారు. కేవలం కార్యాలయ పరిపాలనకే పరిమితం కాకుండా ప్రజలకు చేరువగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను ఎంపిక చేయడం ఈ సర్వే ప్రత్యేకతగా నిలిచింది.ప్రాథమిక ఫలితాల్లో దేశవ్యాప్తంగా సుమారు 100 మంది అధికారులు ఎంపికయ్యారని, వీరిలో కొందరిని "విశిష్ట జిల్లా మేజిస్ట్రేట్లు"గా గుర్తించి రాబోయే ప్రత్యేక సంచికలో ప్రచురించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తెలంగాణ నుంచి ఎంపికైన అధికారుల్లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి స్థానం సంపాదించడం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.రంగారెడ్డి జిల్లాలో ఇటీవల ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, రెవెన్యూ వ్యవహారాలు, ధాన్యం కొనుగోళు ,, భూ పరిరక్షణ చర్యలు, వ్యవసాయ రంగ సమన్వయం, పట్టణాభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగాన్ని సమర్ధంగా నడిపించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా ప్రజావాణి కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం పరిపాలనకు కొత్త దిశను ఇచ్చిందని అధికారులు చెబుతున్నారు.అలాగే జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతర సమీక్షలు నిర్వహించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, ప్రజా అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాల్లో కలెక్టర్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోళ్ల వేగవంతం, వానకాలం పంటలపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సేవల పర్యవేక్షణ వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారని అధికారులు తెలిపారు.సంక్షోభ పరిస్థితుల్లోనూ పరిపాలనను సమర్థంగా నిర్వహించడం ఈ సర్వేలో ముఖ్య ప్రమాణంగా నిలిచింది. ప్రజా సమస్యలపై వేగంగా స్పందించడం, ఫీల్డ్ స్థాయిలో అధికారులను సమన్వయం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా రంగారెడ్డి జిల్లా పరిపాలనకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ గుర్తింపు కేవలం ఒక అధికారిక ఎంపిక మాత్రమే కాకుండా జిల్లా పరిపాలన ప్రజలకు ఎంత చేరువగా పనిచేస్తోందన్న దానికి నిదర్శనంగా భావిస్తున్నారు. దేశస్థాయి సర్వేలో చోటు దక్కించుకోవడం ద్వారా రంగారెడ్డి



జిల్లా పరిపాలనకు మరింత విశ్వసనీయత పెరిగిందని, ఇది జిల్లా అధికార యంత్రాంగానికి మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఇలాంటి గుర్తింపులు మరింత ప్రేరణనిస్తాయని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పారదర్శక పరిపాలనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని అధికారులు తెలిపారు. దేశవ్యాప్త స్థాయిలో లభించిన ఈ గుర్తింపు రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చిందని ప్రజలు కూడా అభినందిస్తున్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్కు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీగా హేమలత రెడ్డి విరూపాక్ష నియామకం

**హైదరాబాద్- :**



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్కు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీ గా విరూపాక్ష హేమల తను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సౌత్ ఇండియ జనరల్ సెక్రటరీ గా విరూపాక్ష హేమలత నియమితులైన సందర్భం గా మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ , మా నియామ కానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.సంస్థ అభివృద్ధికి పనిచేస్తూనే హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందించి అవసరమైన కార్యక్రమాలు చేపడతామన్నారు. నా నియామకం బాధ్యతను పెంచిందన్నారు. జనరల్ సెక్రెటరీగా నియమితులైన హేమలతను పలువురు ప్రముఖులు, సంస్థ ప్రతినిధులు, సభ్యులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పద్మశాలి టౌన్షిప్ త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం:మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల :**
ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్లో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పద్మశాలి టౌన్షిప్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్బీ కార్యనిర్వాహక సంచాలకురాలు పంకజను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 132 ఎకరాల్లో విస్తరించి ఉన్న పద్మశాలి టౌన్షిప్లో సుమారు 2400 కుటుంబాలు నివసిస్తున్నాయని, డంపింగ్ యార్డు సమీపంలో ఉండటంతో భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు తీవ్ర త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కలుషిత నీరు తాగడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.కాలనీలో తక్షణమే త్రాగునీటి వసతి కల్పించాలని, అవసరమైతే కొత్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, యుద్ధ ప్రాతిపదికన కొత్త పైప్లైన్లు వేయాలని ఆయన అధికారులను కోరారు.ప్రజల ఆరోగ్యం కాపాడటం తమ తొలి బాధ్యత అని, పద్మశాలి టౌన్షిప్ నీటి



సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.అధికారిణి పంకజ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాలనీ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ,ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్,మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఆకారపు అరుణ్,దేవి రెడ్డి,పద్మశాలి టౌన్షిప్ కాలనీ ప్రతినిధులు ముప్పు రామారావు,పండాల అనురాధ, యాదగిరి గౌడ్, మమతా విజయ్, నారా జనార్ధన్, వనం విజయ్ కుమార్, ఓవల్ దాస్ చక్రపాణి, దొంతా శ్రీనివాస్, మేకల సురేఖ వేణు, దీపా అరవింద్, కరుణాకర్, యేముల మధుసూధన్, పున్న నవనీత, శేషు, బింగి ఉదయ భాస్కర్, సుకన్య రజనీకాంత్, పల్లవి శ్రీనివాస్, శ్రీనివాస్ వర్మ, జయకర్, సుంత పెద్దబొమ్మ అర్చన, నాగమణి, కవిత స్వాతి, ప్రియాంక, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
20 మే 2026

## ఉప్పల్లో తాగునీటి,మురుగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ



**ఉప్పల్/ :**
లఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గంలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థల దుస్థితిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ పంకజను బగాయత్లోని కార్యాలయంలో కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అత్యవసరంగా చేపట్టాల్సిన తాగునీటి, మురుగునీటి అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదించి, ప్రాధాన్యత ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, సక్రమమైన మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## స్వేరోస్ నెట్వర్క్ గ్రామ కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగా మాతంగి రోహిత్**



**శంకరపట్నం:**
శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో మం గళవారం స్వేరోస్ నెట్వర్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీని వాస్ ఆధ్వ ర్యంలో గ్రామ కమిటీ ఎన్ను కోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా మాతంగి రోహిత్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా నెలవేణి శంకర్,ఉపాధ్యక్షులు గా మాతంగి అజేయ్,నెలవేణి వంశీ, గ్రామశాఖ కోశాధికారి మాతంగి చరణ్ తేజ్, ఆర్గనైజ్ సెక్రటరీలుగా మొరే రాజకుమారి, మారముళ్ల యస్వంత్,సంయుక్త కార్యదర్శులు గా మారముళ్ల తరుణ్,లాల్ ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వేరో నెట్వర్క్ యొక్క ఐడియాలజీని గడపగడపకు తీసుకెళ్తామని, అభివృద్ధి చెందే దిశగా పాటుపడతామని గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన కుంటను పరిశీలించిన అధికారులు



**తుర్కపల్లి, మే 19 :**
తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల తెగిపోయిన నింగుల కుంట ను మంగళవారం డిఆర్డిఏ నాగిరెడ్డి, ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. ఇటీవల గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి గ్రామంలో నింగుల కుంట చెరువు తెగిపోవడం జరిగిందని ఫారెస్ట్, డి ఎఫ్ ఓ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా ఫారెస్ట్ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు తెగిపోయిన కుంటను పరిశీలించి మరమ్మత్తులు చేయడానికి పరిశీలన చేసినట్లు తెలిపారు. ఇట్టి పనులను ఉపాధి హామీ నిధుల ద్వారా మరమ్మత్తులు చేసే విధంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లంకల గీతారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జావేద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాల్గొన్నారు

## ఎంసెట్లో రాష్ట్ర తొలి ర్యాంక్ సాధించిన మల్లాడి రుషికి కేటీఆర్ అభినందనలు





**ఉప్పల్:**
ఎంసెట్--2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 156.63 మార్కులతో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్ సాధించిన చిలుకనగర్ డివిజన్కు చెందిన మల్లాడి రుషిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా అభినందించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ చేతుల మీదుగా రుషికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. చిలుకనగర్ డివిజన్కు చెందిన కొండల్ రెడ్డి కుమార్తె మల్లాడి రుషిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నానక్రామ్గూడలోని కేటీఆర్ నివాసానికి తీసుకెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి రాష్ట్రంలో తొలి స్థానం సాధించడం గొప్ప విషయమని అన్నారు. మల్లాడి రుషి విజయం చిలుకనగర్ డివిజన్తో పాటు మొత్తం ఉప్పల్ నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. లక్ష్యసాధన కోసం పట్టుదలతో కృషి చేస్తే ఎలాంటి విజయాన్నైనా సాధించవచ్చని రుషి నిరూపించిందని కొనియాడారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర శ్రమతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల అంకితభావం విజయానికి పునాదిగా నిలుస్తాయని తెలిపారు. మల్లాడి రుషి సాధించిన ఘన విజయంపై సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, తెలంగాణ విద్యార్థులు దేశ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. రుషి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత, ప్రవీణ్ ముదిరాజ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్, సోమశేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్లో పలు కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఉప్పల్కు చెందిన అరటికాయల వెంకటేష్ మాతృమూర్తి అరటికాయల వీరమణి ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన పరమేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరమణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే ఉప్పల్ గాంధీ నగర్కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగారం వెంకటేష్ తండ్రి నాగారం కొమురయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కలిసి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వీరమణి, కొమురయ్య మరణం తీరని లోటని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. "కష్ట సమయంలో మేమంతా మీకు తోడుగా ఉంటాం" అని అన్నారు.

## ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి**

**శాస్త్రవేత్త డా.శ్రీధర్**

**లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు**

**చూపాలి ఉద్యాన శాస్త్రవేత్త టి.హిమబిందు**




**మాడుగులపల్లి:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం బుధవారం (లేదా ఇక్కడ వారం వేయండి) ఘనంగా జరిగింది గ్రామంలోని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగు మెళకువలపై శాస్త్రవేత్తలు, అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని, ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, నేల స్వభావాన్ని బట్టి అవసరమైన మేరకే ఎరువులు వాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వరి రకాలను ఎంచుకుని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని తెలిపారు అనంతరం కేవీకే కంపసాగర్ ఉద్యాన శాస్త్రవేత్త టి. హిమబిందు మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ వరి పంటపైనే ఆధారపడకుండా లాభదాయకమైన కూరగాయలు, పండ్ల తోటలు, మరియు ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను వివరిస్తూ కనీసం సొంత కుటుంబ అవసరాల కోసమైనా రసాయన రహిత సేంద్రీయ సాగును ప్రారంభించాలని ఆమె పిలుపునిచ్చారు,మండల వ్యవసాయ అధికారి బి. సన్నీ రాజ్, ఉద్యాన అధికారి పి. అనంత రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి విధానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల రాయితీలు (సబ్సిడీలు), పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి సైదులు, ఉప సర్పంచ్ శరత్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఈ ఓ రేణుక, జె. వికాస్, ఆదర్శ రైతు వెంకన్న, మహిళా సంఘాల ప్రతినిధులు బి. హేమలత, కె. అన్నపూర్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేవు వెంకటరత్నం





**అన్నపురెడ్డిపల్లి :**
ఉపాధి చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం దశలవారీగా అంతం చేయాలని చూస్తుందని అన్నపురెడ్డిపల్లి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం అన్నారు. మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రదేశాలకు వెళ్ళి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించారు. రాజపురం గ్రామంలో ఉపాధి హామీ పని దగ్గరకు వెళ్ళిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా కూలీల కోసం కనీసం టెంట్ ఏర్పాటు చేయడం లేదని మే నెల కావడంతో ఎండలు మండిపోతున్న కనీసం చల్లటి నీళ్ళు లేవని అదేవిధంగా మెడికల్ కిట్టు ఒక్కటి కూడా పని ప్రదేశంలో కనపడటం లేదని అన్నారు. ఉపాధి కూలీలకు వచ్చిన గడ్డపలుగులు, పారాలు, బుట్టలు లెక్కలు చెప్పకుండా అనేక చోట్ల మాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి గాంధీ బొమ్మని తొలిగించి విబిజి రామ్ జి అనే కొత్త పేరుతో దశలవారీగా ఉపాధి పనిని అంతం చేయాలని కుట్రలు జరుగుతున్నాయి అని అన్నారు. దానికి భాగంగా ఉదయం,మధ్యాహ్నం ఫోటోలు పెట్టీ కూలీలను పని చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అన్నారు. మండలంలో ప్రతి పని ప్రదేశంలో టెంట్, మంచి నీళ్ళు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచి కూలీలకు రక్షణ కల్పించాలని కూలీలకు ఎటువంటి ప్రమాదం జరిగిన సంబధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co